అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 304 | 15-12-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## మెస్సితో మ్యాచ్ జీవితకాల

# జ్ఞాపకం

## : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ , అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సిల మధ్య ఉప్పల్ స్టేడియంలో నిన్న(శని వారం) ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌తో క్రీడాభిమానులంతా ఖుషీ అయిపోయారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా మెస్సికి ధన్యవాదాలు తెలిపారు సీఎం

### ప్రపంచానికి చాటి చెప్పాం..

'మా ఆహ్వానాన్ని మన్నించి, మా హైదరాబాద్ నగరాన్ని ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచినందుకు లియోనెల్ మెస్సి, ఫుట్‌బాల్ దిగ్గజాలు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు. మాతో చేరి నిన్న (శనివారం) సాయంత్రం జీవితకాల జ్ఞాపకంగా మార్చినందుకు మా నా యకుడు రాహుల్ గాంధీకి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాం. తెలంగాణ అంటే క్రీడలు, శ్రేష్ఠత, ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పాం. నగరం అంతటా విధుల్లో ఉన్న అన్ని శాఖల అధికారులు, భద్రతా సిబ్బంది, నిర్వాహకులు, సిబ్బందికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తు న్నాం. మా ప్రభుత్వం తరపున, మా అతిథులకు, క్రీడా ప్రేమికులు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



### రెండోసారి తప్పని సరిగా అధికారంలోకి వస్తాం : మహేష్ గౌడ్

2

## ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు

# ఈ పోరాటం

### పేదల ఓటు హక్కును లాగేసుకోవాలని చూస్తోంది

### 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ఈ భారీ నిరసన ప్రదర్శనలో రేవంత్ రెడ్డి.. బీజేపీ, ఎన్నికల సంఘం (ఈసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు.. దళితులు, ఆదివాసులు, మైనారిటీలు, పేదల ఓటు హక్కును లాగేసుకోవాలని ప్రయత్నించారు. కానీ మహాత్మా గాంధీ, అంబేడ్కర్ తదితరుల పోరాటంతో వారికి ఓటు హక్కు వచ్చింది. ఇప్పుడు అదే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బీజేపీ మళ్లీ ఆ ఓట్లను లాగేసుకోవాలని చూస్తోంది' అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఈ పోరాటం కీలకమని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితర జాతీయ నేతలతో పాటు రేవంత్ రెడ్డి ప్రసంగానికి వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల నుంచి భారీ స్పందన లభించింది.



### ఆస్ట్రేలియాలోని ఓ బీచ్‌లో కాల్పులు.. 10 మంది మృతి

2

## రెండో విడత ఎన్నికల ఫలితాల్లో

# కాంగ్రెస్‌దే పైచేయి

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలలోనూ అధికార కాంగ్రెస్ పార్టీనే ఆధిక్యంలో ఉంది. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నానికి పోలింగ్ పూర్తి కాగా.. కౌంటింగ్ ప్రారంభమైంది. ప్రస్తుతానికి కాంగ్రెస్ 374 స్థానాలతో ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో బిఆర్ఎస్ 43, బిజెపికి 18, ఇతరులకు 98 స్థానాలు దక్కాయి. కాగా, ఈ విడతలో 193 మండలాలలో 4,333 సర్పంచి స్థానాలకు, 38,350 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కాగా, సర్పం చ్ స్థానాలకు 12,782 మంది అభ్యర్థులు పోటీ పడగా, వార్డు స్థానాలకు 71,071మంది అభ్యర్థు లు పోటీ పద్దారు.



## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే

# ప్రయత్నం జరుగుతోంది

2

### ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపణ

### హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ

### జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు

### అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.



## అక్కడ మోదీ వ్యతిరేక నినాదాలతో

# మాకు సంబంధం లేదు

### ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసన

### ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వివాదాస్పద నినాదాలు

### మోదీ సమాధి తవ్వుతాం అంటూ నినాదాలు

### స్లోగన్స్‌తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన కాంగ్రెస్

### అది బీజేపీ పనేనంటూ ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు



2 లో..



2 లో..

## గోట్ టూర్... ముంబై చేరుకున్న మెస్సీ

### సచిన్ టెండూల్కర్‌తో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొననున్న ఫుట్‌బాల్ స్టార్



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

2 లో..

### నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు

### ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్

### వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ

# గోట్ టూర్... ముంబై చేరుకున్న మెస్సీ

**సచిన్ టెండూల్కర్‌తో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొననున్న ఫుట్‌బాల్ స్టార్**

**వాంఖడే స్టేడియంలో బాలీవుడ్ ప్రముఖులతో ఎగ్జిబిషన్ మ్యాచ్**

**కోల్‌కతా అనుభవాల నేపథ్యంలో ముంబైలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**పిల్లల కోసం ఫుట్‌బాల్ క్లినిక్, తన వస్తువుల వేలం కూడా నిర్వహించనున్నారు**



హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తన 'గోట్ టూర్'లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ముంబై చేరుకున్నాడు. తన భారత పర్యటనలో కోల్‌కతా, హైదరాబాద్‌ల తర్వాత ఇది మూడో మజిలీ. ముంబైలో మెస్సీ పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నాడు. క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగే ఓ కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో మెస్సీ భేటీ కానున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత సాయంత్రం 5 గంటలకు వాంఖడే స్టేడియంలో బాలీవుడ్ ప్రముఖులతో కలిసి మెస్సీ ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడనున్నాడు. ఈ కార్యక్రమానికి వేలాదిగా అభిమానులు తరలివస్తారని అంచనా వేస్తున్నారు. అనంతరం జరిగే ఓ ప్రైవేట్ ఫ్యాషన్ షోలో, 2022 ఫిఫా వరల్డ్ కప్‌కు సంబంధించిన తన వస్తువులను మెస్సీ వేలం వేయనున్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'గోట్ ఫుట్‌బాల్ క్లినిక్'లో భాగంగా మెస్సీ చిన్నారు లకు ఫుట్‌బాల్ మెళకువలు నేర్పించనున్నాడు. భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రీ కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటాడని తెలుస్తోంది. నిన్న కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుల వైఫల్యం కారణంగా గందరగోళం చెలరేగింది. ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ముంబై పోలీసులు నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ పర్యటనలో మెస్సీ పిల్లలతో కలిసి ఫొటోలకు పోజులిస్తూ, ఉప్పల్ స్టేడియంలోని వీఐపీ బాక్స్‌లో కూర్చుని అభిమానులకు అభివాదం చేశారు. ముంబై పర్యటన ముగిశాక, మెస్సీ తన టూర్‌లో చివరి నగరమైన ఢిల్లీకి బయలుదేరి వెళతాడు.

## ఆస్ట్రేలియాలోని ఓ బీచ్‌లో కాల్పులు.. 10 మంది మృతి

సిడ్నీ: అక్షరకలం ప్రతినిధి

ఆస్ట్రేలియాలో కాల్పులు కలకలం సృష్టించాయి. సిడ్నీలోని బాండీ బిచ్‌లో ముసుగు ధరించిన దుండగులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. బీచ్‌లో జరుగుతున్న ఓ ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకొని దుండగులు ఒక్కసారిగా తుపాకులతో ఫైరింగ్ చేశారు. ఈ దుర్ఘటనలో పది మందికి పైగా పర్యాటకులు మృతి చెందారు. కాల్పులకు భయపడి పర్యాటకులు పరుగులు తీశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. ఓ దుండగుడిని హతమార్చారు. మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. బీచ్‌లోకి పర్యాటకులను నిషేధించారు. ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లొద్దంటూ న్యూ సౌత్ వేల్స్ పోలీసులు సోషల్‌మీడియా ద్వారా తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని.. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. కాల్పుల్లో గాయపడిన వారిని హెలికాప్టర్లు, 30 అంబులెన్సుల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## రెండోసారి తప్పని సరిగా అధికారంలోకి వస్తాం : మహేష్ గౌడ్

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ సిఎం రేవంత్ రెడ్డి,అధిష్టానం చూసుకుంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొన్ని వివరాలడిగారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ కు ఆకర్షణ కాబోతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని విమర్శించారు. భవిష్యత్తు ఉంటే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎందుకు బయటకు వస్తారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణలో మాజీ సిఎం కెసిఆర్ కు ఉన్న చరిష్మా ప్రత్యేకమైనదని, పార్టీ నడపడం కెసిఆర్ తప్ప ఎవరితో సాధ్యం కాదని కొనియాడారు. తొలి దశ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ స్థానాల్లో గెలిచిందని, బిఆర్ఎస్ పెద్దగా సాధించింది ఏమీ లేదని అన్నారు. రెండోసారి తప్పనిసరిగా అధికారంలోకి వస్తామని తెలియజేశారు. తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రజలు పూర్తి స్థాయిలో సంతోషంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

**నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు**

**ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్**

**వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్య తలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థా గత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటి వరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోంది

**ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపణ**

**హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ**

**జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు**

**అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.



## దేశంలో అత్యంత ఫిట్టెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి: సోదరుడు కొండల్ రెడ్డి

**హైదరాబాద్‌లో మెస్సీతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి**

**రేవంత్ రెడ్డి ఫిట్‌నెస్‌పై సోదరుడు కొండల్ రెడ్డి ప్రశంసలు**

**దేశంలోనే అత్యంత ఫిట్‌నెస్ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ అని కితాబు**

**ఆరోగ్యవంతమైన దేశానికి ఇలాంటి నేతలే ఆదర్శమని వ్యాఖ్య**



హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే అత్యంత ఫిట్‌నెస్ ఉన్న ముఖ్యమంత్రి అని ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డి ప్రశంసించారు. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో కలిసి సీఎం రేవంత్ హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ ఆడిన నేపథ్యంలో కొండల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 56 ఏళ్ల వయసులోనూ తన సోదరుడు చూపించిన ఉత్సాహం, ఫిట్‌నెస్ అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో 38 ఏళ్ల మెస్సీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ, గోల్స్ చేస్తూ మెస్సీతో సమానంగా అడుగులు కదిపారని కొండల్ రెడ్డి తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. "ఇది నిజమైన స్ఫూర్తి. ఇలాంటి నాయకులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా దేశ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తారు. నాయకులు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం ఇస్తే, పౌరులు కూడా చురుగ్గా ఉండేందుకు, జీవనశైలి వ్యాధులతో పోరాడేందుకు ప్రేరణ పొం దుతారు. తద్వారా ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మించవచ్చు" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇ లాంటి ఉత్సాహభరితమైన నాయకత్వానికి మరింత శక్తి చేకూరాలని కొండల్ రెడ్డి ఆకాంక్షించారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారతీయులే బలం

**భారత్-అమెరికా బంధం ఇరు దేశాలకూ ఎంతో ప్రయోజనకరమని వ్యాఖ్య**

**అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారతీయుల నైపుణ్యాలు కీలకమన్న శ్రీ థానేదార్**

**గ్రీన్‌కార్డ్ బ్యాక్‌లాగ్ వంటి ఇమ్మిగ్రేషన్ సమస్యలు పరిష్కరించాలని సూచన**

**రాజకీయాల్లో భారతీయ అమెరికన్లు చురుగ్గా పాల్గొనాలని పిలుపు**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి



భారత్-అమెరికా మధ్య బలమైన బంధం ఇరు దేశాలకూ ఎంతో మేలు చేస్తుందని భారత సంతతికి చెందిన అమెరికన్ కాంగ్రెస్‌మన్ శ్రీ థానేదార్ అన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో భారతీయ అమెరికన్లు పోషిస్తున్న పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. డెట్రాయిట్‌లో జరిగిన 'ఇండియా అబ్రాడ్ డైలాగ్' ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ వలసదారులు తమతో పాటు విలువైన స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్), వ్యవస్థాపక నైపుణ్యాలను అమెరికాకు తీసుకొస్తున్నారని, దేశ ఆర్థిక పోటీతత్వానికి ఇవి చాలా కీలకమని థానేదార్ వివరించారు. రక్షణ, సాంకేతికత, విద్య, సరఫరా గొలుసుల వంటి అనేక రంగాల్లో ఇరు దేశాలు సహజ భాగస్వాములని ఆయన అభివర్ణించారు. గ్రీన్‌కార్డ్ బ్యాక్‌లాగ్‌లు, హెచ్-1బీ వీసాలపై అనిశ్చితి కారణంగా భారతీయ అమెరికన్లు ప్రస్తుతం భయానక పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇమ్మిగ్రేషన్ సంస్కరణల కోసం తన పోరాటం కొనసాగిస్తానని థానేదార్ హామీ ఇచ్చారు. అదే సమయంలో, అమెరికాలో పెరుగుతున్న హిందూ వ్యతిరేక ద్వేషాన్ని, హింసను తీవ్రంగా ఖండించారు. తాను 'యాంటీ-హిందూఫోబియా' తీర్మానానికి నాయకత్వం వహించానని, సమాజంలో మతపరమైన విద్వేషాలకు చోటు లేదని స్పష్టం చేశారు. భారతీయ అమెరికన్లు రాజకీయాల్లో, పౌర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని శ్రీ థానేదార్ పిలుపుని చ్చారు. అమెరికాలోని 10 నగరాల్లో జరగనున్న ఈ డైలాగ్ సిరీస్, విధాన రూపకర్తలకు, ప్రవాస భారతీయులకు మధ్య వారధిగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. తదుపరి సమావేశం చికాగోలో జరగనుండగా, దానికి కాంగ్రెస్‌మన్ రాజా కృష్ణమూర్తి హాజరుకానున్నారు.

## అక్కడ మోదీ వ్యతిరేక నినాదాలతో మాకు సంబంధం లేదు

**ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసన**

**ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వివాదాస్పద నినాదాలు**

**మోదీ సమాధి తవ్వుతాం అంటూ నినాదాలు**

**స్లోగన్స్‌తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన కాంగ్రెస్**

**అది బీజేపీ పనేనంటూ ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు**

కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా కొందరు కార్యకర్తలు అనుచిత నినాదాలు చేయడంతో రాజకీయ దుమారం రేగింది. అయితే, ఈ వివాదంతో తమకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం కుమ్మక్కై ఎన్నికలను తారుమారు చేస్తున్నాయని ఆరోపిస్తూ ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు "మోదీ తేరీ కబ్ర ఖుదేగీ, ఆజ్ నహీ తో కల్ ఖుదేగీ" (మోదీ నీ సమాధి తవ్వుతాం, ఈ రోజు కాకపోతే రేపు) అంటూ నినాదాలు చేశారు. దీంతో పాటు "ఓట్ల దొంగ.. గద్దె దిగు" అంటూ కూడా స్లోగన్స్ వినిపించాయి. ఈ నినాదాలు తీవ్ర చర్చనీయాంశం కావడంతో కాంగ్రెస్ పార్టీ స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ మాట్లాడుతూ.. "అవి పార్టీ అధికారిక నినాదాలు కావు. అవగాహన లేని కొందరు కార్యకర్తలు అలా చేసి ఉండొచ్చు. 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' అన్నదే మా అసలు నినాదం," అని వివరించారు. మరో సీనియర్ నేత నానా పటోలే మరో అడుగు ముందుకేసి, ఇది బీజేపీ కుట్ర అయి ఉండొచ్చని ఆరోపించారు. "ఇలాంటి నినాదాలు కాంగ్రెస్ పార్టీ నుంచి రావు. అసలు సమస్యను పక్కదారి పట్టించేందుకే బీజేపీ తమ వాళ్లను పంపి ఇలాంటి నినాదాలు చేయించి ఉండొచ్చు. 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' అనే నినాదాన్ని రాహుల్ గాంధీ ఇచ్చారు. మిగతా వాటితో మాకు సంబంధం లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ సత్తా ఏంటో ప్రపంచానికి చూపించాం

**హైదరాబాద్‌లో మెస్సీ టూర్ విజయవంతంపై సీఎం రేవంత్ హర్షం**

**తెలంగాణ అంటే ఏంటో ప్రపంచానికి చాటి చెప్పామన్న ముఖ్యమంత్రి**

**దిగ్గజ క్రీడాకారులు మెస్సీ, లూయిస్ సువారెజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**సహకరించిన అధికారులు, సిబ్బంది, అభిమానులకు ధన్యవాదాలు**

**కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీకి సీఎం ప్రత్యేక ధన్యవాదాలు**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ పర్యటన విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ అంటే క్రీడలు, తెలంగాణ అంటే శ్రేష్ఠత, తెలంగాణ అంటే ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పామని ఆయన అన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "మా ఆహ్వానాన్ని మన్నించి హైదరాబాద్ నగరానికి విచ్చేసి క్రీడాభిమానులను, ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచిన ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనెల్ మెస్సీ, లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై, ఈ సాయంత్రాన్ని జీవితాంతం గుర్తుండిపోయేలా చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన నగరంలోని అధికారులు, భద్రతా సిబ్బంది, నిర్వాహకులు, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. వచ్చిన అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం అందించడంలో క్రమశిక్షణతో వ్యవహరించిన క్రీడాభిమానులకు, ప్రజలకు ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ సత్తాను ప్రపంచానికి చూపించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్





## కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ... గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

జిల్లాలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, తీర్థాల, గోళ్ళపాడు, ముదిగొండ, నేలకొండపల్లి, ముజ్జిగుడెం ,రాజేశ్వరపురం, కూసుమంచి, జల్లేపల్లి, దమ్మాయిగూడెం, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కునువినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## పోలిశెట్టి జూలియన్ సేవలు అభినందనీయం



అక్షర కలం నల్లగొండ

ఫాదర్ పోలిశెట్టి జూలియన్ చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మలేషియా దేశంలోని కౌలాలంపూర్ లో గ్లోబల్ లీడర్స్ అవార్డ్స్ సెమినార్లో మదర్ తెరిసా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ అయిన రెవరెండ్ ఫాదర్ పోలిశెట్టి జూలీయన్ ను ఘనంగా సన్మానించి అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రైతులకు మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నందుకు గాను అంతర్జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గదని అన్నారు. 55 దేశాల ప్రతినిధుల పాల్గొన్న ఈ కార్యక్రమంలో అరుదైన పురస్కారం పొందడం జిల్లాకే గొప్ప పేరు అని కొనియాడారు. అనంతరం నల్లగొండ బిషప్ రెవరెండ్ కరణం ధమన్ కుమార్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ జనరల్ సెక్రెటరీ పసల శౌరయ్య, లూర్దు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## డాన్స్ మాస్టర్ కల్లూరి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్




అక్షర కలం నల్లగొండ

నల్లగొండ జిల్లా నకిరేకల్ కు చెందిన కల్లూరి వెంకటేశ్వర్లు తెలంగాణ నాట్య మేళం పై పరిశోధన చేసినందుకుగాను, ఉచితంగా బీద విద్యార్థులకు నాట్య విద్య నేర్పిస్తూ భోజన వసతి కల్పిస్తూ సేవా దృక్పథంతో చేస్తున్న సేవలకు గాను చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ రాజా అన్న మలై మందిరంలో యూనివర్సిటీ చైర్మన్ మాన్యూల్, తమిళనాడు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సంపత్ కుమార్, అరుణాచల్ ప్రదేశ్ హిమాలయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రకాష్ దివ్యరాణ, నీలం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ షమీం అహ్మద్ లు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు.

## మేయర్ నివాసంలో పరామర్శించిన మంత్రి తుమ్మల



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. మేయర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ కుటుంబ సభ్యులతో కూడా మంత్రి మాట్లాడారు.వారితోపాటు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ చౌదరి మందడపు మనోహర్ లక్ష్మి,మిక్కిలినేని నరేంద్ర,సుధాకర్,నరాల నరేష్, కృష్ణ, తదితరులు ఉన్నారు

## సీఎస్ కు ఘన స్వాగతం పలికిన కలెక్టర్

### గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న సిఎస్ రామకృష్ణారావు





అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదివారం నాగార్జునసాగర్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొనే నిమిత్తం నాగార్జున సాగర్ వెళుతూ మార్గ మధ్యంలో నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చారు. నల్గొండకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావుకు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధరణ పరిశీలకురాలు, ఐఎఎస్ అధికారి కోర్రా లక్ష్మి, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండి, ఐ ఏ ఎస్ అధికారి భవేష్ మిశ్రా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పలువురు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. గతంలో తాను నల్గొండ జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా పనిచేసిన రోజులను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరులు ఉన్నారు.

## ఇందిరానగర్ పంచాయతీలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థిని పాయం లలిత విస్తృత ప్రచారం.





ఇల్లందు / అక్షర కలం.

ఇల్లందు మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పాయం లలిత, వార్డు మెంబర్ అభ్యర్థి వల్లాల రంజిత్ కుమార్, కాకాటి భార్గవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇమామ్ తదితర మహిళా క్రియాశీలక కార్యకర్తలతో కలిసి ఆదివారం ఒకటి రెండువార్డు లలోను ఐదు నుండి పది వార్డుల వరకు విస్తృత ప్రచారం నిర్వహించారు. గతంలో పాయం లలిత కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ గెలిచి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో ఇందిరా నగర్లో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులను చేశారు. ప్రజలలో మంచి పేరును సంపాదించారు.శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదిరా భిమానాలతో రెండోసారి ఇందిరా నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబడిన పాయం లలిత కాంగ్రెస్ పార్టీ శ్రేణులతొ కలిసి ఇప్పటికే ఈ పంచాయతీలో మూడు రౌండ్లు ప్రచారం చేసి నేడు నాలుగవ ప్రచారంలో దూసుకెళ్తుంది. ఇంటింటికి ఇంటింటికి తిరుగుతూ కలియ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు,నూతన రేషన్ కార్డుల మంజూరి, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా 100 పడకల ఆసుపత్రుల నిర్మాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రాంత అభివృద్ధిని చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటేయాలని వారు ఓటర్లకు మనవి చేశారు. ఇప్పటికే ప్రజల అభిమానాన్ని పొందిన ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాయం లలిత విజయ ప్రధాన దూసుకెళు న్నారు. ఇందిరానగర్ పంచాయతీలో పాయం లలిత ఎక్కడికి వెళ్లినా ప్రజలు అక్కున చేర్చుకొని తమ అభిమానాన్ని చాటుతున్నారని ఆమె తెలిపారు.

## సింగరేణి సంస్థకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఏది?

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 14 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణం లోని సిఐటియు యూనియన్ ఆఫీసులో ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ సాధించిన లాభాలలో నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 51:49 శాతం డివిడెండ్లు తీసుకోవడమే తప్ప సంస్థను ఆర్థికంగా అభివృద్ధి చేయడం గానీ సంస్థకు రావాల్సిన బకాయిలు ఇప్పించకపోవడంలో గాని కొత్త గనులను కేటాయించి సంస్థకు భవిష్యత్తును పెంచడంలో గాని ఎలాంటి సహకారం చేయకుండా ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సంస్థ నిధులను దుబారగా వాడుకుంటూ, సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం లేదని, కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ బొగ్గును ఎక్కువ ధరకు కొనుగోలు చేయాలని చెప్తూ సింగరేణికి మాత్రం బొగ్గు ధరలు తగ్గించుకోమని, నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలంటూ ఉచిత సలహాలు ఇవ్వడం ఏమిటని విమర్శించారు. తెలంగాణ నుండి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ఉన్న సింగరేణికి అన్యాయం జరుగుతుందని, రాజకీయ జోక్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. మరోవైపు సిఐటియు కల్పిస్తున్న అవగాహనతో కార్మికులలో వస్తున్న ఆదరణను ఓర్వలేని రియాజ్ అహ్మద్ తన వయసు గౌరవానికి సంబంధం లేకుండా కాంట్రాక్టు కార్మిక, పర్మినెంట్ కార్మిక సంఘంకు తేడా తెలియడం లేదని, పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ విమర్శించడం మానుకోవాలని, గతంలోనూ ఇతర యూనియన్లపై తప్పుడు ఆరోపణలు చేయడం చర్చలకు రాకుండా తోక ముడవడం పరిపాటేనని, గతంలో జరిగిన ఎన్నికల్లో కార్యకర్తలకు ముఖం చాటేసి నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచిన చరిత్ర రియాజ్ అహ్మద్ కు ఉన్నదని, అర్థంపర్థం లేని ఆరోపణలు చేసి కార్మికుల్లో చులకన కావద్దని హితవు పలికారు. సిద్ధాంతపరంగా సిఐటియు ఎటువంటి చర్చల కైనా సిద్ధమైనా ఎప్పుడైనా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇటీవల సింగరేణిలో సెక్యూరిటీ, క్లరికల్ సిబ్బంది సరిపడ లేకున్నా కూడా యాజమాన్యం ఎన్నికలకు పంపడం వలన వారు ఆర్థికంగా నష్టపోతున్నారని దీనిని సరి చేసేలా సింగరేణికి ఓడి మస్టర్ ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఎలక్షన్ కమిషనర్ కు సిఐటియుగా లేఖ రాశామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ముఖ్య నాయకులు జోరుక వెంకటేష్, జడల ప్రవీణ్, పసునూటి శ్రీకాంత్, నాగవల్లి శ్రీధర్, నామాని సురేష్, సయ్యద్ అమీర్, కలువల శ్రీనివాస్, బాసబోయిన కుమారస్వామి, తాజుద్దీన్, రవికాంత్, శరన్ లు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్రా÷–యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చిరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను




మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

**ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు**

**హైదరాబాద్,**

ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026–2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్–కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక–కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై–ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్–2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు –రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క–సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

## నేడు యూపి బిజెపి అధ్యక్ష ఎన్నిక

**కేంద్రమంత్రి పంకజ్ చౌదరి ఏకగ్రీవమయ్యే ఛాన్స్**

**లక్నో,**

ఉత్తరప్రదేశ్ బిజెపి అధ్యక్షపదవికి ఆదివారం ఎన్నిక జరుగనుంది. అయితే ఈ ఎన్నికలో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఆయన వెంట ఉన్నారు. ఆదివారం రోజు ఓటింగ్ జరుగుతుంది. ఆ తర్వాత కొత్త రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు. అయితే పంకజ్ చౌదరి తప్ప మరెవరూ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఓటింగ్ జరిగే అవకాశం చాలా తక్కువ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడానికి ఆయన ఢిల్లీ నుంచి లక్నోకు వచ్చినప్పుడు ఆయనకు సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీలందరినీ లక్నోకు పిలిపించామని, వాళ్లతో పాటు తాను కూడా వెళ్తున్నానని ఆయన చెప్పారు. యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గురించి అడిగినప్పుడు, అలాంటిదేమీ లేదని, తాను కేవలం సమావేశానికి వెళ్తున్నానని అన్నారు. అలాగే పార్టీ హైకమాండ్ తనకు ఏ బాధ్యత ఇచ్చినా నెరవేరుస్తానని చెప్పారు. ఆ సమయంలో ఆయనతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యూపీ ఎన్నికల పరిశీలకుడు వినోద్ తవ్డే కూడా ఉన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్, పంకజ్ చౌదరి ఇద్దరూ కూడా గోరఖ్‌పూర్ ప్రాంతానికి చెందినవారు. పంకజ్ చౌదరి తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ నుంచి ఏడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని కౌన్సిలర్‌గా ప్రారంభించి, గోరఖ్‌పూర్ డిప్యూటీ మేయర్‌గా, ఆపై 1991లో తొలిసారి పార్లమెంటు సభ్యుడయ్యారు. యోగి ఆదిత్యనాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి కూడా ఈ ప్రాంత రాజకీయాల్లో పంకజ్ చౌదరి ఆయనకు ప్రత్యర్థిగా ఉన్నారు. పంకజ్ చౌదరి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎదగడం ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో యోగి అధికారానికి కళ్లెం వేయడంగా భావిస్తున్నారు. పంకజ్ చౌదరిని బీజేపీ కేంద్ర నాయకత్వానికి ప్రతినిధిగా పలువురు రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.

## కంభంలో సపందన ఫైనాన్స్‌పై ఆగ్రహం

**మోసపూరిత విధానాలపై ఖాతాదారుల ఆందోళన**

**ఒంగోలు,**

ప్రకాశం జిల్లాలోని కంభం పట్టణానికి చెందిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వాకం వల్ల అనేక మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంస్థ మోసపూరిత కార్యకలాపాలపై ఆగ్రహించిన బాధితులు, సంస్థ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పలువురు బాధితులు దాదాపు 16 నెలల క్రితం తమ కుటుంబ అవసరాల కోసం ఈ సంస్థలో రుణాలు తీసుకున్నారు. వారు క్రమం తప్పకుండా తమకు కేటాయించిన లీడర్‌కు ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల మళ్లీ ఆర్థిక అవసరాల నిమిత్తం సంస్థను లోన్ అడిగేందుకు వెళ్లిన బాధితులకు ఊహించని షాక్ తగిలింది. పాత లోన్ సరిగ్గా చెల్లించలేదని, అందువల్ల కొత్త లోన్ మంజూరు కుదరదని సంస్థ సిబ్బంది చెప్పడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాము సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ, సంస్థ ఉద్దేశపూర్వకంగా తప్పుడు రికార్డులు సృష్టించి తమకు కోర్టు నోటీసులు కూడా పంపిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ సంస్థ మోసం కారణంగా తమ సిబిల్ స్కోరు పూర్తిగా దెబ్బతిందని, భవిష్యత్తులో ఇతర బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 15 మందికి పైగా ఇదే తరహాలో మోసానికి గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం స్పందించి, తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, వెంటనే న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

**కోల్‌కతా,**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సూవారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

## మ్యాచ్ అడకుండానే వెనుదిరిగిన మెస్సీ

**కోల్‌కతా,**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

## మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

**యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్**

**కోల్‌కతా,**

భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. అ÷–జ్గ÷ంటీననా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శుక్రవారమే నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

**4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం**

**అమరావతి**

రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

## బీమా డబ్బులు కోసం హత్యలు

**మొన్న కరీంనగర్..ఇప్పుడు అనకాపల్లి**

**మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు**

**అనకాపల్లి,**

ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అయితే పోలీసులు ఈ కేసును చాకచక్యంగా ఛేదించి హత్య కేసుగా నిర్ధరించారు. దారుణానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో ఈనెల 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై ఉన్న గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారాయణమూర్తి పేరుమీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ.1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

**బ్రాహ్మణపల్లె సబ్‌స్టేషన్ ఆధునీకరణ**

**రాజంపేట**

అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ లక్ష్యమని అన్నమయ్య జిల్లా విద్యుత్తు శాఖ ఎస్.ఇ ఎం.సత్యరాజ్ కుమార్ తెలిపారు. విద్యుత్తు ఈ.ఈ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు గాను 220 కే.వి బ్రాహ్మణపల్లె సబ్ స్టేషన్ నందు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఇక్కడ మూడు ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని, 220 కే.వీ సింగిల్ జిబ్రా బజ్ ను ట్విన్ మౌజ్ బజ్ గా ఆధునీకరిస్తున్నా మన్నారు. అలాగే సి.కే పల్లి–రేణిగుంట 220 కేవీ వనరును లిలో చేసి రూపాంతరం చేయడం జరుగోతోందని తెలిపారు. అలాగే ఆకేపాడు మరియు వత్తలూరులో 33 కేవీ ఫీడర్లు నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా రాజంపేట మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు దోహదపడునున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్.ఈ సి.హెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఈ.ఈ లు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, చంద్రశేఖర్, డి.ఈ.ఈ లు అచ్యుత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, గోవింద్, ఏ.ఈ.ఈ లు దినేష్ కుమార్, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే

### విజేత బిజెపిని అభినందించిన ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ**

తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశథరూర్ అభినందించారు. ప్రజాతీర్పును తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. తన సుదీర్ఘ పోస్ట్‌లో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ను సైతం ఆయన ప్రశంసించారు. కేరళ అభివృద్ధికి యూడీఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చిన రోజు ఇది. తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి తొణికిసలాడుతోందని శశిథరూర్ సంతోషం వ్యక్తం చేశారు. తిరువనంతపురంలో చారిత్రక పనితీరును బీజేపీ ప్రదర్శించిందని, సిటీ కార్పొరేషన్‌ను గెలుచుకున్నందుకు హృదయాపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. 45 ఏళ్ల లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అవకతవకల పాలనకు వ్యతిరేకంగా మార్పు కోరుతూ తాను ప్రచారం సాగించానని, అయితే ఇదే తరహాలో మార్పు కోరుతున్న మరో పార్టీకి అంతిమంగా ఓటర్లు తీర్పునిచ్చారని చెప్పారు. స్థానిక సంస్థలకు రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ వార్డులను కైవసం చేసుకున్న యూడీఎఫ్‌ను సైతం ఆయన అభినందించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజా ఫలితాల ద్వారా ప్రజలు శక్తివంతమైన సంకేతాలనిచ్చారని అభివర్ణించారు. కష్టపడి పనిచేయడం, స్పష్టమైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా 2020 కంటే మంచి ఫలితాలను సాధించామన్నారు. కేరళ అభివృద్ధికి పునరకింతమై పనిచేస్తామని, సుపరిపాలనకు కట్టుబడి మునుముందుకు దూసుకు వెళ్తామని అన్నారు. కాగా, కేరళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకూ వెలువరించిన ఫలితాల ప్రకారం, ఎల్డీఎఫ్ అధీనంలోని కొల్లాం, త్రిసూరి, కొచ్చిలో యూడీఎఫ్ గెలుపు ఖాయమైంది. అయితే తిరువనంతపురంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే చారిత్రక విజయాన్ని సాధించింది. 101 వార్డుల్లో 50 వార్డులు సొంతం చేసుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ 29 వార్డులు, యూడీఎఫ్ 19 వార్డులు గెలుచుకోగా, రెండు వార్డులను ఇండిపెండెంట్లు గెలుచుకున్నారు. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.

## అంధ క్రికెటర్ దీపిక వినతి

### స్వగ్రామానికి రోడ్డు మంజూరు

### వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటి సిఎం

**అమరావతి,**

అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## కళ్లముందే కన్నకూతురు మృతి

### తను నడుపుతున్న ఆటో కిందపడి దుర్మరణం

### గూగుల్ మ్యాప్ చూసుకుంటూ పోవడంతో ప్రమాదం

అనకాపల్లి,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవ్వరికీ తెలీదు. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న వారు హఠాత్తుగా మృత్యుఒడిలోకి వెళు తుంటారు. అనుకోని ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు విడుస్తుంటారు. అయితే క్లళెదుట అయిన వారు ప్రాణాలు విడిస్తే ఆ బాధ వర్ణణాతీతమనే చెప్పాలి. ప్రాణాల కోసం కొట్టమిట్టాడుతున్న ఆత్మీయులను కాపాడుకోలేక వారు నరకయాతన అనుభవిస్తారు. ఇలాంటి ఘటనే అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. తండ్రి కళ్ల ముందరే కుమార్తె ప్రాణాలు విడిచింది. తన ముందే కన్నబిడ్డ అలా చనిపోవడంతో ఆ తండ్రి కుప్పకూలి పోయాడు. అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. సునీత అనే (18) యువతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. అది కూడా తండ్రి ఆటో కింద పడి ఆమె ప్రాణాలు కోల్పోయింది. శనివారం ఉదయం టెట్ పరీక్ష కోసం స్వయంగా తండ్రి ఆటోలోనే పరీక్షా కేంద్రానికి బయలుదేరింది సునీత. కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు సదరు తండ్రి గూగుల్ మ్యాప్ సహాయం తీసుకున్నాడు. అయితే అదే తన కుమార్తెను దూరం చేస్తుందని అతడు ఊహించలేకపోయాడు. గూగుల్ మ్యాప్ చూసుకుంటూ ఆటో నడుపుతుండగా అనకాపల్లి జిల్లా సుంకరమేట్ట వద్ద ఆటో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో సునీత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పరీక్ష రాసేందుకు వెళ్తున్న కూతురు.. తన ఆటోకింద పడి ప్రాణాలు వివడవడంతో ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

### వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే

హైదరాబాద్, సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాపల్లె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను

నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.------------

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్?కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా స్పంంచారు.నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, "ఏం జరిగిందో



జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు." దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ



టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు.పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉండటంతోపాటు పాకిస్తాన్ హోంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నఖ్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం.మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.

## క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

### మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హారీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు.ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పంంచాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హోం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వి నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వి ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యెస్ట్ రేటింగ్స్

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్?లో అభిషేక్? వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్?లో ప్రస్తుతం టాప్ ర్యాంక్?లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్?లో ఈ ఫార్మాట్?లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్? కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్? రికార్డ్? కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్?







సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్? విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్?కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్? ప్లేస్?లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్?లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్?తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్?లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్?తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్?లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్?తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్?లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్?గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్?తో 6 ఇన్నింగ్స్?ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.



# ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్

టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు. తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన



డాక్టర్ దిన్షా పార్డీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు.



ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలని శ్రేయాస్ తెలిపాడు.

# ప్రో కబడ్డీ లీగ్-12వ సీజన్ విజేత ఢిల్లీ

### ఉత్కంఠ పోరులో పుణేరి పల్టాన్‌పై విజయం!

### 12 సీజన్లలో రెండోసారి ఛాంపియన్‌గా దబాంగ్ ఢిల్లీ

ప్రో కబడ్డీ లీగ్-12వ సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ కేసీ విజేతగా అవతరించింది. ఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో 31-28 తేడాతో టేబుల్ టాపర్ పుణెరి పల్టన్‌ను ఓడించింది. ఫలితంగా ఆషు మాలిక్ కెప్టెన్సీలోని ఢిల్లీ రెండోసారి పీకేఎల్ టైటిల్ అందుకుంది. గతంలో 8వ సీజన్‌లో ఢిల్లీ ట్రోఫీ నెగ్గిన విషయం తెలిసిందే. ప్రస్తుత హెడ్ కోచ్ జోగిందర్ నర్వాల్ అప్పుడు ఆ జట్టుకు కెప్టెన్‌గా ఉండటం విశేషం. తద్వారా పీకేఎల్‌లో కెప్టెన్‌గా, హెడ్‌కోచ్‌గా టైటిల్ గెలిచిన రెండో వ్యక్తిగా జోగిందర్ నిలిచాడు.

ఈ విజయంతో దబాంగ్ ఢిల్లీ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. సీజన్ 2లో యు ముంబా తర్వాత, సొంతగడ్డపై ఆడుతూ ట్రోఫీ గెలిచిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఇదే మ్యాచ్‌లో ఢిల్లీ డిఫెండర్ ఫజల్ అత్రాచలి పీకేఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. ఇక పుణెరి పల్టన్‌తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఢిల్లీ రైడర్ నీరజ్ నర్వాల్ 8 పాయింట్లతో సత్తా చాటగా.. అజింక్య పవార్ 6 పాయింట్లతో రాణించాడు. మరోవైపు, పుణెరి పల్టన్ తరఫున ఆదిత్య షిండే సూపర్ టెన్ సాధించినా.. అభినేష్ నాడరాజన్ 4 ట్యాకిల్ పాయింట్లతో మెప్పించినా ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం చెలాయించిన దబాంగ్ ఢిల్లీ ఫస్టాఫ్‌లో పుణేరి పల్టాన్ ఒకసారి ఆలౌట్ చేసి 20-14తో ఆధిక్యంలో నిలిచింది. తొలి అర్ధ భాగంలో రైడింగ్‌లో 13 పాయింట్స్ సాధించిన దబాంగ్ ఢిల్లీ.. 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. సెకండాఫ్‌లో మాత్రం దబాంగ్ ఢిల్లీ అనూహ్యంగా తడబడింది. రైడర్స్ విఫలమవ్వడంతో ప్రత్యర్థి చేతిలో ఒకసారి ఆలౌట్ అయ్యింది. దాంతో స్కోర్లు సమమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ ఫజల్ అట్రాచలీ కీలక ట్యాకిల్ పాయింట్‌తో ఆధిక్యం అందించి విజయాన్ని ఖాయం చేశాడు. సెకండాఫ్‌లో దబాంగ్ 4 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 5 ట్యాకిల్ పాయింట్స్ సాధించగా.. పుణేరి పల్టాన్ 8 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. ఫస్టాఫ్ వైఫల్యం పుణేరి పల్టాన్ ఓటమిని ఖరారు చేసింది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ క్వాలిఫయర్-2లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే.



# రోహన్ బోపన్న ఆటకు గుడ్? బై

### ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్?బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్?స్టాగ్రామ్?లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్?లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్?లో అనేక టోర్నమెంట్?ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్? తరఫున గతేడాదే తరఫున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్



గ్రాండ్‌స్లామ్ అలాగే %ఘ్యా% టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్?కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు. 'ఇక గుడ్? బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం? అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకె?ట్?ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్?లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా




బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది"నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు. బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్?లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్?లో గోల్డ్? మెడల్ దక్కించుకుంది. 2022 ఆసియా గేమ్స్?లో మిక్స్?డ్ డబుల్స్?లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్?కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్?లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.



# రోహిత్, కోహ్లీల రికార్డులను బద్దలుకొట్టిన బాబర్

టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ ఆజం ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నారు. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో 11 పరుగుల ఇన్నింగ్స్‌తో బాబర్ ఆజం అత్యధిక పరుగులు చేసిన పురుషుల టీ20 అంతర్జాతీయ బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఆయన భారత దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించారు. పాకిస్తాన్ తరఫున బాబర్ ఆజం టీ20లకు తిరిగి రావడం అంత గొప్పగా లేదు. అతను రెండు బంతుల్లో డకౌట్ అయి పెవిలియన్‌కు తిరిగి వెళ్ళాడు. అయితే, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని రెండో గేమ్‌లో ఈ కుడిచేతి బ్యాట్స్‌మెన్ కొంత సరిదిద్దుకున్నాడు. పాకిస్తాన్ 111 పరుగుల లక్ష్యాన్ని తొమ్మిది వికెట్లు చేతిలో ఉండగా, 41 బంతులు మిగిలి ఉండగానే ఛేదించడంతో 18 బంతుల్లో 11 పరుగుల అజేయమైన ఇన్నింగ్స్‌తో ఒక బౌండరీ సహాయంతో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ 11 పరుగుల



ఇన్నింగ్స్ కారణంగా బాబర్ ఆజం ఒక అద్భుతమైన టీ20 రికార్డును సాధించాడు. భారతదేశానికి చెందిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించాడు. బాబర్ 123 ఇన్నింగ్స్‌లలో 4234 పరుగులతో పురుషుల టీ20లలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను మాజీ భారత కెప్టెన్ రోహిత్‌ను అధిగమించాడు. రోహిత్ 151 ఇన్నింగ్స్‌లలో 4231 పరుగులు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 117 ఇన్నింగ్స్‌లలో 4188 పరుగులతో తన కెరీర్‌కు ముగింపు పలికాడు. బాబర్ (39.57) రోహిత్ (32.05) కంటే ఎక్కువ సగటును కొనసాగించినప్పటికీ అది విరాట్ (48.69) తో పోలిస్తే తక్కువ. ముగ్గురిలో రోహిత్ అధిక స్ట్రైక్ రేట్‌ను కొనసాగించాడు. బాబర్ డోనోవాన్ ఫెర్రేరా బౌలింగ్‌లో లాంగ్-ఆఫ్‌కు సింగిల్ తీసి



అతను ఈ ఘనతను సాధించాడు. ఆసియా కప్ జట్టు నుండి అతని మినహాయింపుపై విమర్శలు వచ్చిన తర్వాత మాజీ పాకిస్తాన్ కెప్టెన్‌ను టీ20 జట్టులోకి తిరిగి పిలిచారు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో చిరకాల ప్రత్యర్థి భారతదేశంతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ ఆసియా కప్‌ను కోల్పోయింది. ఇది వచ్చే ఏడాది భారతదేశం, శ్రీలంకలో జరగనున్న టీ20 ప్రపంచ కప్ ముందు బాబర్‌ను తిరిగి జట్టులోకి చేర్చడానికి థింక్ ట్యాంక్‌ను ప్రేరేపించింది. 2024లో ప్రపంచ కప్ విజయం తర్వాత భారత ద్వయం తమ టీ20 కెరీర్‌కు ముగింపు పలకడంతో టీ20లలో రన్-స్కోరింగ్ చార్ట్‌ల పరంగా రోహిత్, విరాట్ కంటే బాబర్ చాలా ముందుంటాడు. బాబర్ ఏకైక ప్రముఖ పోటీదారుగా ప్రస్తుతం ఇంగ్లాండ్‌కు చెందిన జోస్ బట్లర్ కనిపిస్తున్నాడు. అతను 132 ఇన్నింగ్స్‌లలో 3,869 పరుగులు సాధించాడు. లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించిన తర్వాత పాకిస్తాన్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను సమం చేసింది. రెండు జట్లు ఇప్పుడు నవంబర్ 1, శనివారం అదే వేదికలో సిరీస్ డిసైడర్ కోసం ఒకదానితో ఒకటి తలపడతాయి. రెండో టీ20 గురించి చెప్పాలంటే.. ఫాహీమ్ అష్రఫ్ నాలుగు వికెట్లు తీశాడు. పాకిస్తాన్ ప్రొటీస్‌ను 19.2 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ చేసింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ సైమ్ అయూబ్ 71 పరుగుల అజేయమైన ఇన్నింగ్స్‌తో తిరిగి రావడంతో పాకిస్తాన్ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక






## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.





## హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి


పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి ÷-లకైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే.




## సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

### ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు.



## బెట్టింగ్ యాప్‌ల కేసు

### ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే.



# ముంబైలో మెస్సీ మ్యాజిక్... వాంఖెడేలో సచిన్‌తో చారిత్రక భేటీ

**ముంబై వాంఖడే స్టేడియంలో అభిమానులను అలరించిన మెస్సీ**

**క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో ప్రత్యేకంగా సమావేశం**

**మహారాష్ట్ర ప్రభుత్వ 'మహా-దేవ' ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన సీఎం**

**కోల్‌కతాకు భిన్నంగా ముంబైలో ప్రశాంతంగా ముగిసిన ఈవెంట్**



**అక్షరకలం ప్రతినిధి,**

అతడు వచ్చాడు, చూశాడు, అందరి హృదయాలను గెలుచుకున్నాడు. కేవలం గంట వ్యవధిలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ముంబైని తన మాయతో కట్టిపడేశాడు. తన 'గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ముంబైలోని చారిత్రక వాంఖడే స్టేడియానికి విచ్చేసిన మెస్సీ, ఇక్కడి అభిమానులకు మరచిపోలేని అనుభూతిని పంచాడు. ఈ సందర్భంగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌తో మెస్సీ సమావేశం కావడం ఈ పర్యటనకే హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పలువురు భారత ఫుట్‌బాల్ క్రీడాకారులు, సినీ తారలు, ప్రముఖులతో మెస్సీ ముచ్చటించాడు. సాయంత్రం 5:30 గంటలకు స్టేడియంలోకి అడుగుపెట్టిన మెస్సీ, సరిగ్గా గంట తర్వాత తిరిగి వెళ్లేసరికి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కోల్‌కతాలో కేవలం పదిహేను నిమిషాల పాటు కనిపించి తీవ్ర నిరాశకు గురిచేసిన అనుభవానికి ఇది పూర్తిగా భిన్నం. కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం, అల్లర్ల కారణంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కతా, హైదరాబాద్‌ల తర్వాత ముంబైలో పర్యటించిన మెస్సీ, ఇక్కడే అభిమానులతో ఎక్కువ సమయం గడిపాడు. ఈ కార్యక్రమంలో భాగంగా మెస్సీ, సచిన్ టెండూల్కర్‌తో తన అనువాదకురాలి సహాయంతో ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ సందర్భంగా సచిన్ తన సంతకంతో కూడిన భారత జట్టు జెర్సీని మెస్సీకి బహూకరించాడు. తన జెర్సీ నంబర్ 10ని చూపిస్తూ, ఇద్దరి జెర్సీ నంబర్ ఒకటే కావడంపై ఆనందం వ్యక్తం చేశాడు. సాకర్ లో మెస్సీ జెర్సీ నెంబరు కూడా 10 కావడం విశేషం. అనంతరం సచిన్ మొదట మరాఠీలో, తర్వాత ఇంగ్లీష్‌లో ప్రసంగించాడు. వాంఖడేలో తన మరపురాని జ్ఞాపకాలలో మెస్సీతో సమావేశం కూడా ఒకటిగా నిలిచిపోతుందని అన్నాడు. ఆ సమయంలో స్టేడియంలోని అభిమానులు "మెస్సీ, సచిన్, సువారెజ్" అంటూ చేసిన నినాదాలు మార్మోగాయి. మెస్సీతో పాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ వేదికపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ 'ప్రాజెక్ట్ మహా-దేవ'ను అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని పాఠశాల స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులకు అండగా నిలిచి, వారి కలలను సాకారం చేయడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఈ ప్రాజెక్ట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. సీఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ వివరాలను మెస్సీకి వివరించి, భవిష్యత్తులో ఇక్కడి నుంచే మెస్సీ లాంటి దిగ్గజాలు పుట్టుకురావాలని ఆకాంక్షించారు. ప్రాథమికంగా 16 మంది క్రీడాకారులను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నారు. నిజానికి షెడ్యూల్ కంటే అరగంట ఆలస్యంగా వాంఖడేకు చేరుకున్న మెస్సీ, చాలా ఉత్సాహంగా కనిపించాడు. స్టేడియంలోకి అడుగుపెట్టే సమయానికి ఇండియా ఎలెవన్, మిత్రా ఎలెవన్ మధ్య సెలబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతోంది. సునీల్ ఛెత్రి, రాహుల్ భేకే, మహిళా స్టార్ బాలా దేవి వంటి క్రీడాకారులు ఈ మ్యాచ్‌లో పాల్గొన్నారు. మెస్సీ ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, ఫోటోలకు ఫోజులిచ్చాడు. అనంతరం స్టేడియం చుట్టూ తిరుగుతూ, తన జ్ఞాపికలుగా అభిమానుల వైపు ఫుట్‌బాల్స్‌ను తన్నాడు. 'మహా-దేవ' ప్రాజెక్ట్‌లోని చిన్నారులతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. వేదికపైకి చేరుకున్న మెస్సీని సీఎం ఫడ్నవీస్, ఆయన భార్య స్వాగతించారు. అనంతరం బాలీవుడ్ తారలు టైగర్ ష్రాఫ్, అజయ్ దేవగణ్, డినో మోరియాలతో కలిసి ఫోటోలు దిగాడు. సచిన్‌తో సుదీర్ఘంగా ముచ్చటించిన తర్వాత, మెస్సీ తన పర్యటనలో భాగంగా ఇతర కార్యక్రమాలకు హాజరయ్యేందుకు స్టేడియం నుంచి బయలుదేరాడు. రేపు ఉదయం ఢిల్లీకి వెళ్లనున్నాడు.

# హైదరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్... భారీగా పట్టుబడ్డ మందుబాబులు!

**వారాంతంలో పట్టుబడిన 850 మందికి పైగా వాహనదారులు**

**హైదరాబాద్‌లో 460, సైబరాబాద్‌లో 407 కేసులు నమోదు**

**తాగి ప్రమాదం చేస్తే 10 ఏళ్ల జైలు తప్పదని పోలీసుల హెచ్చరిక**

**అక్షరకలం ప్రతినిధి,**

హైదరాబాద్ నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వీకెండ్ లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 850 మందికి పైగా పట్టుబడినట్లు ఆదివారం పోలీసులు వెల్లడించారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 12, 13 తేదీల్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 460 మందిని పట్టుకున్నారు. వీరిలో 350 మంది ద్విచక్ర వాహనదారులు, 25 మంది ఆటో డ్రైవర్లు, 85 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. ఇక సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రైవ్‌లో 407 మంది పట్టుబడ్డారు. వీరిలో 290 మంది ద్విచక్ర వాహనదారులు, 90 మంది కార్ డ్రైవర్లు, 18 మంది ఆటో డ్రైవర్లు, 9 మంది భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. డ్రంక్ డ్రైవింగ్ విషయంలో ఏమాత్రం సహించేది లేదని, ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. గత వారం (డిసెంబర్ 8-13) సైబరాబాద్ పరిధిలో 385 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు విచారించగా... 16 మందికి జైలు శిక్ష, జరిమానా విధించాయి. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

# రెండవ "పంచాయతీ" ప్రశాంతం

**-పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

**- ఓ బూతులో ఎక్కువ మంది ఓటర్లు ఉండడంపై ఆగ్రహం**

**-పిఓ సంధ్యకు షోకజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**

**-అత్యధికం మాడుగులపల్లి, అత్యల్పంగా పెద్దవూర మండలంలో పోలింగ్**



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని



10 మండలాలలో ఆదివారం నిర్వహించిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 281 గ్రామాల్లో సర్పంచ్, 2408 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. ఒంటిగంట లోపు క్యూలైన్లో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. కౌంటింగ్ పూర్తయిన అనంతరం విజేతలు ఎవరో తేలనుంది. ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు అన్ని చోట్ల బారులు తీరారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు చేరుకొని తమ ఓటును వేశారు. ఒక్క ఓటు కూడా గెలుపు లో కీలకం కావడంతో వివిధ పార్టీల రాజకీయ నాయకులు సుదూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను కూడా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. వృద్ధులు, వికలాంగులను ప్రత్యేక వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

## అధికారికి షోకాజ్ నోటీసు.....

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మితో కలిసి మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, ఓటు వేసేందుకు గుర్తింపుగా తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఒక పోలింగ్ బూతు లో పోలింగ్ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పరిమితికి మించి ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఉండడం పట్ల ప్రిసైడింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ప్రిసైడింగ్ అధికారి, స్కూల్ అసిస్టెంట్ సంధ్య కు షోకాజ్ నోటీస్ జారిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతిరోజూ టెలికాన్ఫరెన్సు తో పాటు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్ ఓలు అత్యవసరమై బయటికి వెళ్ళవలసి వస్తే తప్పనిసరిగా ఒక గజిటెడ్ ఆఫీసర్ కు స్టాచ్యూటరీ మెటీరియల్ అప్పగించి వెళ్లాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలైన బాలెట్స్ తో పాటు, ఎన్నికల సామాగ్రి వచ్చిన తర్వాత దగ్గరలోని ఎస్టిఓలో భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోదని అన్నారు.

## మీడియాతో మాట్లాడుతూ....

అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వార్డులకు పోలింగ్ జరుగుతున్నదని, ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతున్నదని, ఉదయం 11 గంటల వరకు 32 శాతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. దామరచర్ల మండలం పెద్ద మండలం అయినందున కౌంటింగ్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలని, ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఈ సందర్భంగా ఆమె స్టేజ్ టు రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించాలని చెప్పారు. అంతకుముందు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఎన్నికల పరిశీలకురాలు, జిల్లా కలెక్టర్ కు వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తో పాటు, డిపిఓ వెంకయ్య, దామరచర్ల ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.



## భారీ బందోబస్తు.....

జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ నిఘా ఉంటుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకువాలని పిలుపునిచ్చారు. జిల్లా లో పోలీస్ యాక్ట్ 30 అమలలో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బాణాసంచా పేల్చడం, డీజెలు ఏర్పాటు చేయడం అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అత్యధికంగా మాడుగులపల్లి మండలంలో....

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్లోని 10 మండలాలకు సంబంధించి మొత్తం పోలింగ్ 88.74 గా శాతం నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 28.15 శాతం 11 గంటలకు 56.44 , ఒంటిగంటకు 82.74, ఓటు వేసేందుకు క్యూలైన్లో ఉన్న వారితో కలిపి మొత్తం 88.74 శాతం పోలింగ్ నమోదయింది. అడవిదేవులపల్లి లో 91.17 శాతం, అనుముల 91.34, దామరచర్ల 89.05, మాడుగులపల్లి 92.34, మిర్యాలగూడ 85.79, నిడమనూరు 88.87, పెద్దవూర 87.03, త్రిపురారం 88.54, తిరుమలగిరి సాగర్ 89.24, వేములపల్లి 89. 58 శాతం పోలింగ్ నమోదయింది. కాగా అత్యధికంగా మాడుగుల పల్లి మండలంలో శాతం, అత్యల్పంగా పెద్దవూర మండలంలో పోలింగ్ నమోదయింది.



# ఆజాద్ నగర్ లో పాయం స్వాతి గెలుపును కాంక్షిస్తూ రాయల్ టి మున్నా,ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఉధృత ప్రచారం.



**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఆజాద్ నగర్లో మైనార్టీ ముస్లీమ్ ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పాయం స్వాతి గెలుపును కాంక్షిస్తూ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ రాయల్ టీ మున్నా, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్లోని వివిధ వార్డులలో ఆదివారం సుడిగాలి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 10 లక్షల రూపాయల విలువ చేసే ఉచిత వైద్యం, రైతు బీమా, రైతు బంధు తదితర అనేక పథకాలను వివరించారు. ఇంకా చేయాల్సిన, ఇవ్వాల్సిన పథకాలను రానున్న మూడు సంవత్సరాల కాల పరిమితిలో తప్పక ప్రతి అర్హత ఉన్న కుటుంబానికి అందజేస్తుందని వారు తెలిపారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని పాయం స్వాతికి ఓటు వేయాలని కోరారు. బాలాజీ నగర్ లో ని ముస్లిం మైనారిటీకి సంబంధించిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసిన సందర్భంలో వారు మాట్లాడుతూ బాలాజీ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా పాయం స్వాతి తప్పకుండా గెలుస్తుందని, గెలవడమే కాకుండా అఖండ మెజార్టీతో గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అక్తర్, గౌస్,నవీన్, గఫార్,ఆఫ్స ర్, ఖాదర్ బాషా, చిల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయ్:

**సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:**





**హైదరాబాద్: డిసెంబర్ 14,( అక్షర కలం న్యూస్ ):**

వెల్గటూర్ మండలంలోని ముఖ్రావుపేట, పాశిగాం, స్తంభంపెల్లి గ్రామాలు మరియు వెల్గటూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన స్థానిక ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పాలన కొత్త దశకు చేరిందని తెలిపారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని అన్నారు.వెల్గటూర్ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికల విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ సీరియస్ వార్నింగ్.**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,14)**

ఈనెల 17న జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పక హాజరు కావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 17న జిల్లాలోని మక్తల్,మాగనూరు, కృష్ణ నర్వ ఊట్కూర్ మండలాలలో జరిగే ఎన్నికల విధులకు విధిగా హాజరు కావాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి హాజరు కాకపోతే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.



# జిల్లాలో రెండో విడత పోలింగ్ శాతం 84.33

**మొత్తం ఓట్లు 150318.**

**పోలైన ఓట్లు 126769**

**అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,14)**

నారాయణ పేట జిల్లా :నారాయణపేట జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ 84.33 శాతం నమోదు అయింది. రెండో విడత లో దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,50,318 ఓట్లు ఉండగా మొత్తం 1,26,769ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు కాగా పూర్తిగా పోలింగ్ ముగిసిన తర్వాత 84.33 శాతంగా నమోదు అయింది. అయితే మొదటి విడత పోలింగ్ 84.58 గా నమోదు కాగా ఆదివారం నాటి పోలింగ్ 84.33 శాతంగా నమోదయింది. మొదటి విడత పోలింగ్ శాతం కంటే రెండో విడత లో స్వల్పంగా ( కొంచెమే) తగ్గింది.



ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ లో నాలుగు మండలాల్లో మొత్తం 76,642 మంది మహిళా ఓటర్లకు గాను 64,065మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 73 ,674మంది పురుష ఓటర్లకు గాను 62,703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నాలుగు మండలాలలో అత్యధికంగా దామరగిద్ద మండలంలో 85.21 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ధన్వాడ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..

దామరగిద్ద మండలంలో మొత్తం ఓటర్లు 39,812 మంది ఓటర్లు ఉండగా, 33925 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 85.12 శాతం పోలింగ్ నమోదు అయింది. ధన్వాడ మండలంలో మొత్తం ఓటర్లు 30019 మంది ఉండగా, 24,659 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది. మరికల్ మండలంలో మొత్తం 33, 444 మంది ఓటర్లు ఉండగా, 28,381మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 84. 86శాతం పోలింగ్ నమోదు అయింది.ఇక చివరగా నారాయణ పేట మండలంలో మొత్తం ఓటర్లు 47043 మంది ఉండగా వారిలో 39,804మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం నాలుగు మండలాలు కలిపి 84.33 శాతం పోలింగ్ నమోదు అయింది.

# ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే న్యాయ బద్దంగా ఓటింగ్ జరగాలి:మంత్రి పొన్నం ప్రభాకర్:



**హైదరాబాద్: డిసెంబర్ 14,( అక్షర కలం న్యూస్):**

ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే , రాజ్యాంగం విలువలు కొనసాగాలంటే ప్రశాంతంగా న్యాయబద్ధంగా ఓటింగ్ జరగాలి అని బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఓటు చోరికి వ్యతిరేకంగా ఢీల్లీ లో ఏఐసిసి చేపట్టిన ర్యాలీలో పాల్గొనడానికి వెళుతూ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ను తమ తాబేదారిగా మార్చుకొని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా వారికి వ్యతిరేకంగా ఓటు వేసేవారీ ఓటు తొలగించడం..ఓటు చోరికి పాల్పడుతున్న పరిస్థితిని దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్తున్నారుదేశ వ్యాప్తంగా ఓటు చోరికి వ్యతిరేకంగా చేపట్టిన సంతకాలతో ఢిల్లీలో ర్యాలీ జరుగుతుంది..ర్యాలీకి అందరం వెళ్తున్నాం అని అన్నారు ఇప్పటికైన ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేయాలనీ, ప్రజాస్వామిక వాదులంతా ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు ఖండించాలని కోరుతున్నామన్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నుండి ఓటు చోరీ పై లక్షలాది సంతకాల సేకరణ చేసి ఢిల్లీలోని ఏ ద్వారా రాష్ట్రపతి గారికి అందించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా కంకణం కట్టుకొని ఉంటుందన్నారు.


# జిల్లాలో రెండో విడత పోలింగ్ శాతం 84.33

**మొత్తం ఓట్లు 150318.**

**పోలైన ఓట్లు 126769**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,14)

నారాయణ పేట జిల్లా :నారాయణపేట జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ 84.33 శాతం నమోదు అయింది. రెండో విడత లో దామరగిద్ద, నారాయణ పేట, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,50,318 ఓట్లు ఉండగా మొత్తం 1,26,769ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు కాగా పూర్తిగా పోలింగ్ ముగిసిన తర్వాత 84.33 శాతంగా నమోదు అయింది. అయితే మొదటి విడత పోలింగ్ 84.58 గా నమోదు కాగా ఆదివారం నాటి పోలింగ్ 84.33 శాతంగా నమోదయింది. మొదటి విడత పోలింగ్ శాతం కంటే రెండో విడత లో స్వల్పంగా ( కొంచెమే) తగ్గింది. ఆదివారం జరిగిన రెండో విడత పోలింగ్ లో నాలుగు మండలాల్లో మొత్తం 76,642 మంది మహిళా ఓటర్లకు గాను 64,065మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 73 ,674మంది పురుష ఓటర్లకు గాను 62,703 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నాలుగు మండలాలలో అత్యధికంగా దామరగిద్ద మండలంలో 85.21 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ధన్వాడ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది.

మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..

దామరగిద్ద మండలంలో మొత్తం ఓటర్లు 39,812 మంది ఓటర్లు ఉండగా, 33925 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 85.12 శాతం పోలింగ్ నమోదు అయింది. ధన్వాడ మండలంలో మొత్తం ఓటర్లు 30019 మంది ఉండగా, 24,659 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 82.14 శాతం పోలింగ్ నమోదు అయింది. మరికల్ మండలంలో మొత్తం 33, 444 మంది ఓటర్లు ఉండగా, 28,381మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 84. 86శాతం పోలింగ్ నమోదు అయింది.ఇక చివరగా నారాయణ పేట మండలంలో మొత్తం ఓటర్లు 47043 మంది ఉండగా వారిలో 39,804మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం నాలుగు మండలాలు కలిపి 84.33 శాతం పోలింగ్ నమోదు అయింది.


# ఐటీ ఉద్యోగుల పని గంటలు, ఉద్యోగ భద్రతపై హైకోర్టు వ్యాఖ్యలు హర్షనీయం:

**కూనంనేని సాంబశివరావు:**

**హైదరాబాద్: డిసెంబర్ 14,**

( అక్షర కలం న్యూస్): సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు పని వేళలు, ఉద్యోగ భద్రతకు సంబంధించి సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఐటీ ఉద్యోగుల సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని హైకోర్టు చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పేరుకు వైట్ కలర్ ఉద్యోగులైనప్పటికీ విపరీతమైన పనిగంటలతో పాటు, మానసిక ఒత్తిడికి ఇబ్బందులు పడుతున్నారని, చిన్న వయసులోనే జీవనశైలి వ్యాధులకు గురైతున్నారని వారు పేర్కొన్నారు. వారి ఉద్యోగాలకు రక్షణ లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఉద్యోగాలు తీసివేయడం, రాజీనామా చేస్తే డబ్బులు చెల్లించాలనే అగ్రిమెంట్లు రాయించుకోవడం పట్ల జస్టిస్ నాగేష్ భీమపాక ధర్మాసనం వ్యాఖ్యలు ఆహ్వానించ తగినవని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, పని పని గంటలకు సంబంధించి సమగ్ర చట్టం తీసుకురావాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.



# గీత విద్యాలయ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు



**అక్షరకలం చండూరు**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని గీతా విద్యాలయం అధినేత పోలోజు నరసింహ చారి పుట్టినరోజు కార్యక్రమం గీతా విద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పలువురు పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేనగానీ కిరణ్ కుమార్, శేఖర్, నగేష్, ఆంజనేయులు, కళ్యాణ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్లో ప్రముఖుల సందడి....

**చీఫ్ సెక్రటరీ, హైకోర్టు న్యాయమూర్తి లతో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులు...బుద్ధవనం సందర్శించిన రిటైర్డ్ డిజిపి...**

**అక్షర కలం నాగార్జునసాగర్**

నాగర్జునసాగర్,డిసెంబర్, 14 :నాగార్జునసాగర్ లో రెండు రోజులుగా ప్రముఖుల సందడి నెలకొంది. నాగార్జునసాగర్ ఆంధ్ర ప్రాంతంలోని ఏ పీ ఆర్ జె సి లో శని, ఆదివారాలలో కళాశాల సర్వోత్సవాలు నిర్వహించారు. ఈ కళాశాలలో 1975 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరైనారు. దీంతో సాగర్లోని ఆంధ్ర ప్రాంతం, తెలంగాణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు గెస్ట్ హౌసులు అతిథులతో నిండిపోయాయి. ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వారందరూ ఈ కళాశాల స్వర్ణోత్సవాలకు హాజరు కావడంతో నాగార్జునసాగర్ లో ఉన్నత స్థాయి అధికారుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం నాడు నాగార్జునసాగర్ కు చేరుకొని ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం హిల్ కాలనీలోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు గడిపారు. సాగర్ కి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి, రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి కళాశాల సర్వోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాగర్లోని బుద్ధవనాన్ని తన క్లాస్మేట్స్ తో కలిసి సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను తెలియజేసి బుద్ధ వనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరితోపాటు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్, జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,పెద్దవూర రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్..

## కట్టుదిట్టమైన భద్రత మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ..జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 14:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన రెండవ దశ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలోని 7 మండలాల్లో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,62,323 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ శాతం 82.65 శాతంగా నమోదైనట్లు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 80,037 మంది, మహిళా ఓటర్లు 82,284 మంది, ఇతరులు 2 మంది ఉన్నారు. మండలాల వారీగా పోలింగ్ శాతం అన్నపురెడ్డిపల్లి మండలంలో 85.13 శాతం, అశ్వరావుపేట మండలంలో 87.85 శాతం, చంద్రుగొండ మండలంలో 85.93 శాతం, చుంచుపల్లి మండలంలో 66.19 శాతం, దమ్మపేట మండలంలో 85.73 శాతం, ములకలపల్లి మండలంలో 86.59 శాతం, పాల్వంచ మండలంలో 86.58 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పోలీస్ శాఖ, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందన్నారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రతా నిబంధనల ప్రకారం కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య, పూర్తి పారదర్శకతతో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# బొజ్జయి గూడెంలో గెలుపు దిశలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆర్ఎం ప్రియాంక.




**ఇల్లందు / అక్షర కలం.**



ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం బొజ్జయిగూడెం గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సుదర్శన్ కోరి, మెట్ల కృష్ణ ఆధ్వర్యంలో బొజ్జయిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆరం ప్రియాంక గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుపుకొని ఇంటింటికి కలియ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే బొజ్జయిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న 12 వార్డు మెంబర్లలో 8 వార్డు లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవ మయ్యారు. మిగిలిన సర్పంచ్ ఎన్నిక మిగిలిన సర్పంచ్ ఎన్నిక, నాలుగు వార్డుల కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆరేం కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బొజ్జయిగూడెం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతొ ఇంటింటికి కలియ తిరుగుతు విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు, పర్రె శ్రీను, ఎల్. కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఓ ఆధ్వర్యంలో పది పరీక్షల విద్యార్థులకు అవగాహన తరగతులు

**అక్షర కలం/ సత్తుపల్లి**



స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ ఐ ఓ)సత్తుపల్లి యూనిట్ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీనిలో ఎస్ ఐ ఓ ఎక్స్టెన్షన్ డైరెక్టర్ మతీన్ విద్యార్థులను ఉద్దేశించి రాబోవు 10వ తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో పలు సూచనలు ఇవ్వడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి గైడెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా పలు విద్యాసంబదిత కార్యక్రమాలు చేస్తున్నందుకు పలు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎస్ ఐ ఓ ను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముజమ్మిల్ ,ముజీబుర్రహమాన్ పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా....

## – సీతారాం తాండ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్...



**కొల్చారం,డిసెంబర్14(అక్షర కలం):-**

కత్తెర గుర్తుకు ఓటు వేసి... సీతారాం తండా సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను అత్యధిక మెజార్టీచే గెలిపించాలని వరిగుంతం మాజీ ఎంపిటిసి లలిత రామచంద్రనాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ తాండ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండా స్వతంత్ర అభ్యర్థి కమ్లీ మోహన్ సింగ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం తండా కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటయ్యాక మొదటిసారి సర్పంచ్ గా సీతారాం తండాకు ప్రాధాన్యత ఇచ్చామని, ఈసారి తుక్యతాండకు చెందిన అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను గెలిపించేందుకు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు, డంప్యాడ్, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం నిర్మించుకున్నామని... ఈసారి కూడా అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీతారాం తండాను అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరిగంతం సొసైటీ మాజీ చైర్మన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ హరిచంద్ర నాయక్, శ్రీనివాస్ నాయక్, పూల్ సింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేతకు ఘన సన్మానం

**అక్షరకలం చండూరు**



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు, బడుగు బలహీన వర్గాల మునుగోడు నియోజకవర్గ బీసీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నా కైలాష్ నేత ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు (ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు)కురుపాటి గణేష్ ఘనంగా సన్మానించారు. ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పున్నా కైలాష్ నేతను నియమించిందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పీఎం శ్రీ గిరిజన గురుకులం విద్యార్థి ప్రతిభ:

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 14:**



కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థి 69వ రాష్ట్రస్థాయి (ఎస్‌జీఎఫ్) పాఠశాల క్రీడా సమాఖ్య హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటి సంస్థకు గర్వకారణంగా నిలిచాడు. డిసెంబర్ 12 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ హైస్కూల్లో 19 సంవత్సరాల లోపు బాలబాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆర్. గణేష్



జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మొదటి స్థానం సాధించడంతో పాటు బంగారు పతకం గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా గిరిజన గురుకులం కొండాపూర్ ప్రిన్సిపల్ రాజారామ్ గణేష్‌ను అభినందిస్తూ అతని కృషి, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. ఈ విజయంపై వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోచ్ డా. రామ్మోహన్ గౌడ్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం గిరిజన గురుకులానికి గర్వకారణంగా నిలవడంతో పాటు ఇతర విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచేందుకు ప్రేరణగా నిలుస్తుంది.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**–పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**7వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం**

**–పాల్గొన్న గుమ్ముల మోహన్ రెడ్డి, అబ్బగోని రమేష్ గౌడ్**

**అక్షరకలం నల్గొండ**

నల్గొండ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 7వ వార్డు లూయిస్ నగర్ లో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ స్థానిక వార్డు ఇన్చార్జి గుండగోని సాయితో కలిసి ఓర్సు శ్రీను నర్సమ్మ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు కాక నల్లగొండ పట్టణంలోనే 550 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 70 శాతం ఇండ్లు నిర్మాణ దశలు ఉన్నాయని, ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసిన శ్రీను నర్సమ్మ దంపతులను అభినందించారు. నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ లూయిస్ నగర్ లో ఓర్సు శ్రీను నరసమ్మ దంపతులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని ఎంతో అందంగా నిర్మించుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అపోహలు వీడి ఒకసారి లూయిస్ నగర్ లో ఓర్సు శ్రీను దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నల్గొండ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్జ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, కత్తుల కోటి, ఖలీల్, ఎండి. జావిద్, యాదయ్య, పిల్లి రమేష్ యాదవ్, అశోక్, పాదం అనిల్ , యువజన కాంగ్రెస్ నాయకులు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కాపర్తి సంఘటనపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ

**చిట్యాల ఎంపీడీవో తో సహా 12 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు**

**అధికారుల నిర్లక్ష్యం తోనే బ్యాలెట్ పేపర్లు బయటకి**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మురికి కాల్వలో బ్యాలెట్ పేపర్ల కనిపించిన సంఘటనలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది నల్గొండ జిల్లా చిట్యాల మండలం లోని చిన్నకాపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రుద్రారపు బిక్షపతి కత్తెర గుర్తుకు సంబంధించి పోలైన బ్యాలెట్ పేపర్లు పోలింగ్ సెంటర్ దగ్గర్లో ఉన్న పరిసర ప్రాంతాలలో ఉన్న డ్రైనేజీలో, కనబడడం తో బిఆర్ఎస్ సంబంధించిన మాజీ ప్రజా ప్రతినిధులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అందుకున్న నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తక్షణమే ఆర్డిఓ కు సమగ్ర విచారణ జరుపమని ఆదేశించారు. ఆర్డీవో తక్షణమే శుక్రవారం అర్ధరాత్రి చిట్యాల ఎంపీడీవో ఆఫీసులో ఉన్న చిన్నకాపర్తి పోలింగ్ బూత్ కు సంబంధించిన సీజ్ చేసిన పెట్టను మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో మరొకసారి సీజ్ చేసి అదే రాత్రి నలగొండ జిల్లా కేంద్రానికి విచారణ నిమిత్తం తరలించారు. ఈ సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత సున్నితమైన కేసుగా తీసుకొని తక్షణమే విచారణ జరిపించారు. ఈ విచారణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల బ్యాలెట్ పేపర్లు బయటికి వచ్చాయని నిర్ధారించి శనివారం రోజున ప్రకటన విడుదల చేశారు.

**నల్లగొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ ఏజెంట్లు విచారణ**

ఈ ఘటనపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించిన అధికారులతో పాటు సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులను, ఏజెంట్లను విచారించారు. ఈ విచారణలో పోలైన బ్యాలెట్ పేపర్లు బయటికి వచ్చిన సంఘటనకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేశారు. ఈ సంఘటనపై కలెక్టర్ విచారణ జరిపి అధికారుల నిర్లక్ష్యమే బ్యాలెట్ పేపర్లు బయటికి రావడానికి కారణమని నిర్ధారించారు.

**చిన్న కాపర్తి సర్పంచ్ ఎన్నిక ఎన్నికల నియమావళికి లోబడి జరిగింది : కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ చిన్నకాపర్తి గ్రామంలో జరిగిన బ్యాలెట్ పేపర్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. సర్పంచ్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నియమావళికి లోబడి జరిగిందని వారు జరిపిన విచారణలో తేలిందని అన్నారు. పోలింగ్ అయిపోయిన తరువాత చిన్న కాపర్తి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులకు మొత్తం 2256 ఓట్లు పోలయ్యాయని, కౌంటింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ పేపర్లు భద్రపరిచే విషయంలో ప్రిసీడింగ్ ఆఫీసర్ బయటికి వెళ్లడంతో బ్యాలెట్ పేపర్లు నిర్లక్ష్యంగా అక్కడే వదిలి వెళ్లారు అని, శుక్రవారం స్కూల్ ఉండడంతో అక్కడ ఉన్న పేపర్లు బయటికి వచ్చాయని తెలియజేశారు, ఈ సంఘటన జరగడంతో విచారణలో భాగంగా పోలింగ్ అయిన బ్యాలెట్ పేపర్లు స్లిప్పులు అన్ని సరిచూసుకోగా కరెక్ట్ గానే ఉన్నాయని తెలియజేశారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ తప్పిదం జరిగిందని స్పష్టంగా తెలియజేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ సంఘటనకు కారణమైన 12 మందినీ విధుల్లో ఉన్న అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు.

**చిట్యాల ఎంపీడీవో తో సహా 12 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు**

ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన అధికారులను బాధ్యులను చేస్తూ చిట్యాల ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి సహా స్టేజ్ టు అధికారి విజయ్ కుమార్ తో పాటు మరో పదిమంది అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మీడియాకు తెలిపారు. ఎన్నికల విధులను నిర్వహించే అధికారులు ఇకనుంచి అయినా అప్రమత్తంగా ఉండి ఎటువంటి నిర్లక్ష్యాన్ని గురి కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

**ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు**

**హైదరాబాద్,**

హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

# ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్, వేమనపల్లి మండలంలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ తాళ్ళగురిజాల, నెన్నెల, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు పై అధికారులతో సమీక్షించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో ఉండాలని అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉందని, ప్రజలు శాంతియుతంగా సహకరించాలని, గెలుపు, ఓటముల విషయంలో ఎవరూ ఉద్రిక్తతలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, నేన్నెల ఎస్ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ గా నాగరాణి, రఘు విజయం:

### - ఉప సర్పంచ్ గా మునిస్వామి...





**(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 14, )**


నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగరాణి, రఘు గెల్పొందడం జరిగింది. ఇబ్రహీంపట్నం గ్రామ ఉపసర్పంచ్గా మునిస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం గ్రామంలో 8 వార్డులు ఉండగా 5 ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగతా మూడు వార్డులో ఆయా పార్టీల వార్డు అభ్యర్థులు గెలిచారు.. ఇబ్రహీంపట్నం గ్రామంలో మొత్తం ఓట్లు 480 ఓట్లు ఉండగా 440 ఓట్లు. ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ అభ్యర్థి నాగరాణి, రఘు 72 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ తనకు పట్నం గ్రామ సర్పంచ్ గా విజయం అందించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఉంటూ ప్రజా సేవ చేస్తానని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నాగరాణి, రఘు ,ఉపసర్పంచ్ మునిస్వామి లకు వార్డు సభ్యులకు శాలువాలు పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తూరు బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించండి...

### - గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో సండ్ర.

**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కొత్తూరు గ్రామంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలో రైతు వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయం, ఆరోగ్య సబ్ సెంటర్, వైకుంఠధామం నిర్మాణం చేయడంతో పాటు, సుమారు 90 శాతం సీసీ రోడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా పంచాయతీకి కొత్త ట్రాక్టర్‌ను అందజేశామన్నారు.తమ పాలనలో గ్రామం "ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు"ను పొందినట్లు గుర్తుచేసారు.. గ్రామాభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఐనంపూడి సత్యనారాయణతో పాటు వార్డు అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరాభివృద్ధికి అంతర్జాతీయ ప్రమాణాలు..

### మంత్రి తుమ్మల కృషితో

### రూ.249 మంజూరు

### రూ.90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ నిర్మాణం మరియు రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం

### పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధుల మంజూరు

### మార్చినాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార మరియు మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దీనికోసం ప్రణాళిక బద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం మరియు మురుగునీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ద్వారా ఎస్టిపి లకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వర్షపు నీటి వరద మరియు మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు,మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఆదివారం నాడు ఖమ్మంలోని 10,11,14, 19,20,21,41సహా పలు వార్డులను ఆయన సందర్శించారు. ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

### వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి..

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి తుమ్మల పరిశీలించారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తిచేసి ముంపు లేకుండా చూడాలి ఖమ్మంలో ముంపు అనే ప్రశ్న తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ పథకం లో బాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్(ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు),మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోటలో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్ వీరితో పాటు కార్పొరేటర్లు ఆళ్ళ నిరోష అంజిరెడ్డి, చామకూర వెంకటేశ్వర్లు మరియు ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లిలో రామకిష్టయ్య పేరు మళ్లీ మారుమోగుతోంది....

### - తండ్రి ఆశయాల సాధనకు తనయుడు ధనరాజ్ అడుగులు..

### - ధనరాజ్ ప్రచారంతో గ్రామ రాజకీయాల్లో భావోద్వేగ ఉత్కంఠ...

**కొల్చారం, డిసెంబర్14( అక్షర కలం):-**

తండ్రి వారసత్వమే ఆయుధంగా ముందుకు వచ్చిన ధనరాజ్, బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలోకి వచ్చి అప్పాజీ పల్లి గ్రామంలో హాట్ టాపిక్‌గా మారిన ఎన్నిక.. సంపూర్ణ అభివృద్ధి మేనిఫెస్టోతో ప్రజల ముందుకు..దేవాలయాలు, రోడ్లు, నీరు, ఉద్యోగాలు హామీలతో పెరిగిన ఆశలు..నేను పాలకుడు కాదు,గ్రామ సేవకుడినీ...ధనరాజ్ మాటలతో గ్రామ ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం,గెలుపుపై అంచనాలు..కొల్చారం మండల రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన నేత, స్వర్గీయ కన్నెబోయిన రామకిష్టయ్య చేసిన సేవలు నేటికీ అప్పాజీపల్లి గ్రామ ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచాయి. ఆ సేవల జ్ఞాపకాలను స్మరించుకుంటూ, నేడు గ్రామంలో ఆయన పేరు మళ్లీ ప్రతిధ్వనిస్తోంది. రామకిష్టయ్య వారసత్వాన్ని కొనసాగించాలనే సంకల్పంతో ఆయన తనయుడు కన్నెబోయిన ధనరాజ్, బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో అప్పాజీపల్లి రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ ప్రచారం గ్రామాన్ని హాట్ టాపిక్‌గా మార్చింది. ప్రచారంలో భాగంగా ధనరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గల్లి గల్లికి, ఇంటింటా తిరుగుతూ ప్రజలను పలకరిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత స్వర్గీయ రామకిష్టయ్య రోజులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనవుతున్నారు.మా రామకిష్టయ్య చేసిన సేవలు మర్చిపోలేనివి%ౌ% ఇప్పుడు ఆయన కొడుకు అదే బాటలో నడుస్తున్నాడు అంటూ పలువురు చెబుతున్నారు.సంపూర్ణ అభివృద్ధి మేనిఫెస్టోతో ప్రజల ముందుకు తండ్రి కలలను నిజం చేయాలనే సంకల్పంతో ధనరాజ్ గ్రామాభివృద్ధికి విస్తృత మేనిఫెస్టోను ప్రకటించారు. ప్రభుత్వ పథకాలతో పాటు, స్వంత నిర్ణయాలు, స్వంత నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను స్పష్టంగా వెల్లడించడం విశేషం.



గ్రామస్తులు కంటతడి పెట్టుకుంటూ





### - మేనిఫెస్టో ముఖ్యాంశాలు....

పెద్దమ్మ గుడి నిర్మాణం,నాలుగు పేర్లలతో మక్తల పోచమ్మ గుడి నిర్మాణం,హనుమండ్ల గర్భగుడి నిర్మాణం,మహిళా సంఘం భవన నిర్మాణం,ముదిరాజ్ కమిటీ భవన నిర్మాణం,గ్రామంలో మినీ వాటర్ ట్యాంకుల ఏర్పాటు, వినాయక చవితి సందర్భంగా పెద్ద మండపాలకు ?11,116, చిన్న మండపాలకు ?5,111 విరాళం,అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర స్వచ్ఛమైన తాగునీటి సరఫరా,అర్హులైన వారికి పించన్లు ఇప్పించడం,ఇంటర్, డిగ్రీ చదువుతున్న యువతకు మెదక్‌లో ఉద్యోగ అవకాశాల కల్పన,నిరుపేదలకు నీలవర్ణ ఇళ్ల మంజూరు చర్యలు,కొత్త అంగన్‌వాడీ భవనం నిర్మాణం,ప్రభుత్వ పాఠశాలలో డెవలప్‌మెంట్ ప్రచార భాగంగా ధనరాజ్ మాట్లాడుతూ,నేను పాలకుడిని కాదు గ్రామ సేవకుడిని. నా బలం ప్రజల నమ్మకం. నా లక్ష్యం మా ఊరి అభివృద్ధి, ఇది నా నాన్న ఆశయం.నేను తప్పకుండా నెరవేర్చుతాను. నాకు రాజకీయ ఆశలు లేవు. గ్రామ అభివృద్ధికే నా జీవితం అంకితం అని స్పష్టం చేశారు.ఈ మాటలు గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. తండ్రి సేవల ధ్రువపత్రాన్ని గుర్తుచేసుకుంటూ ధనరాజ్ అడుగులు వేస్తుండటంతో, అప్పాజీపల్లిలో కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలు మొలకెత్తుతున్నాయి.

### - 17న తేలనున్న తీర్పు....

రాబోయే ఎన్నికల్లో అప్పాజీపల్లి గ్రామ ప్రజలు మళ్లీ రామకిష్టయ్య కుటుంబానికి గట్టి మద్దతు పలుకుతారా? తండ్రి కలలు, ఆశయాలకు నూతన జీవం పోస్తారా? అన్న ఉత్కంఠతో గ్రామం ఎదురుచూస్తోంది.గ్రామ ప్రజల ఆశీర్వాదమే ధనరాజ్ గెలుపుకు ప్రధాన బలం కానుందన్న చర్చ గ్రామమంతా వినిపిస్తోంది.వేచి చూద్దాం..17వ తేదీ తీర్పు అప్పాజీపల్లి భవిష్యత్తును ఏ దిశగా మలుస్తుందో!



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత ఎన్నికల ప్రక్రియ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14:**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.






ఆదివారం జిల్లాలోని నెన్నెల మండలం మైలారం, గుండ్ల సోమవారం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చిత్తాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2వ విడతలో భాగంగా జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూరు, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని



తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. 2వ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 1 లక్షా 37 వేల 382 మంది ఓటర్లు ఉండగా, 1 లక్ష 8వేల 808 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడంతో 79.2 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన జరగనున్న 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 10 సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారు






**–అక్రమ సొమ్ము, అధర్మం వైపు నేను ఉండను**

**–నా అనుచరులు కూడా ఆ వైపు చూడరు**

**– నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి**

### – ఎమ్మెల్యే రాజ గొపాల్ రెడ్డి పిలుపు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి నాయకులు వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అక్రమ సొమ్ము అధర్మం వైపు తాను ఉండనని స్పష్టం చేశారు. తన అనుచరులు కూడా ఆ వైపు చూడరని అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా లోని మునుగోడు నియోజకవర్గం లో మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలం లోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో ఎవ్వరూ బాధపడవద్దని మా అమ్మ పేరు మీద పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయించామని మరికొన్ని రోజుల్లో మునుగోడు నియోజకవర్గం లో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి మద్దతు తో నూతన కంటి ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు. ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండని కోరారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని, బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి భూకబ్జా దారుడని భూకబ్జాలకు పాల్పడే వాళ్ళకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మం వైపు ఉన్నాడని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుంది. కావున కాంగ్రెస్ అభ్యర్థి మస్తాన్ బాబుకి ఓటు వేయాల్సిందిగా కోరారు. నిజాయితీగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండడని, అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని మరోసారి స్పష్టం చేశారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా....- గుశిక సులోచన యోహాను....

**కొల్చారం, డిసెంబర్14(అక్షర కలం):-**

గ్రామపంచాయతీ ఎన్నికలు లో భాగంగా సంగాయిపేట గ్రామ పంచాయతీ అభ్యర్థిగా గోశిక సులోచన యోహాన్ గార్లకు ఘన స్వాగతం బలికిన సంగాయిపేట తాండవాసులు యువకులు ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచా యతీ ఎన్నికల్లో భాగంగా నేడు సంగాయిపేట తాండ ప్రచారానికి బయలుదేరే ముందు సర్పంచ్ అభ్యర్థి గోషికే సులోచన యోహాన్ గార్లకు ఘన స్వాగతం పలికిన తాండవాసులు యువకులు ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన గారి భర్త యోహన్ మాట్లాడుతూ సంగాయిపేట గ్రామం మరియు తాండ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న నన్ను గెలిపించినట్లయితే మీ అందరి కోసం నా ప్రాణ త్యాగాలకు కూడా వెనకాడనని మీకు



మాటిస్తున్నానని మీ అభివృద్ధి కోసం పాటుపడతానని ముందు నడుస్తానని మీ అందరి బలమే నా బలమని ప్రతి ఒక్క



కులస్తులు ప్రతి ఒక్క కుటుంబీకులు నా ప్రాణ సామానులైన వారందరు ఉంగరం గుర్తుకు ఓటేయాలని వినయ విధేయతలతో కోరారూ,



మార్పు కావాలి గెలుపు మనదే కావాలి గోశిక సులోచన యోహాను తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమం



**మంగపేట, డిసెంబర్ 14 ( అక్షర కలం ):**

మండలంలోని బోరు నర్సాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిధానంలోకి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు ఆదివారం స్థానిక రామాలయంలో అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన దీక్షలు చేసి, తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించిన అయ్యప్పలు ఆదివారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి



పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురు స్వాములు కున్నం వెంకటరెడ్డి, బండపెల్లి రవి, శివకేశవులు తదితరుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు,మిత్రులతో ఆలయం ప్రాంగణ అధ్యాత్మిక శోభతో కోలాహలంగా మారింది.

## జిల్లాలో ప్రశాంతంగా వాతావరణంలో కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14:**

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూరు, వేమనపల్లి మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955